

**శబరిమలలో భారీగా రద్దీ** 3లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu


# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 28 -12 - 2023
సంపుటి: 1 | సంచిక : 223 | పేజీలు : 4 | వెల : 5/-

# టె(న్)ండర్!

## పది ఎంపీ స్థానాలపై బీజేపీ అధినాయకత్వం నజర్



- తెలంగాణలో కమలం పార్టీ లక్ష్యం
- పార్లమెంట్ ఎన్నికలకు పక్కా వ్యూహం
- అభ్యర్థుల ఎంపికపై అగ్రనేతలు కసరత్తు
- కొత్తవారికి అవకాశమివ్వనున్నట్లు ప్రచారం
- పలువురు సిట్టింగులను పక్కన పెట్టే ఛాన్స్
- పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే పనిలో పెద్దలు
- నేడు హైదరాబాద్‌కు అగ్రనేత అమిత్‌షా రాక

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
కొడితే దిమ్మతిరిగి పోవాలంతే.. అంటోంది కమలం పార్టీ. మొన్నటి అసెంబ్లీ ఫలితాలు ఇచ్చిన బూస్టప్‌తో.. భారీగా పార్లమెంట్ సీట్లు కొల్లగొట్టేలా వ్యూహాలు రచిస్తోంది కాషాయదళం. తెలంగాణలో పది అసెంబ్లీ సీట్లు గెలవడమే టార్గెట్‌గా బీజేపీ వ్యూహాలు రచిస్తోందట. దీనిపై రోడ్ మ్యాప్ ఇచ్చేందుకే బీజేపీ కా షహెన్ షా.. అమిత్ షా హైదరాబాద్‌లో అడుగుపెట్టబోతున్నారు. ఈ గురువారం జరగబోయే సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలపై రివ్యూ చేయడమే కాకుండా లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ సన్నద్ధతపై శ్రేణులకు దిశానిర్దేశం చేయ-ంబోతున్నారట. ఇంతకీ అమిత్ షా రచించబోయే ఆ రాజకీయ తంత్రమేంటి? తెలంగాణ లోక్‌సభ బరిలో దిగబోయే ఆ 17మంది నేతలెవరు.? అన్నదీ హాట్ టాఫిక్‌గా మారింది.ఇలా అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయో లేదో.. అలా పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది కమలం పార్టీ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో టార్గెట్ రీచ్ అవకపోయనా, ఫలితాలపై బీజేపీ అగ్రనాయకత్వం కొంత సంతృప్తిగానే ఉందట. 2018 ఎన్నికలతో పోలిస్తే, సీట్లు, ఓట్లు భారీగా పెరగడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచింది. దీంతో అసెంబ్లీ ఎన్నికలకు రెట్టించిన ఉత్సాహంతో

మిగతా 3వ పేజీలో...



# దరఖాస్తుల దండోరా..

- గ్యారంటీ స్కీములకు నేటి నుంచి అర్జీలు స్వీకరణ
- రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన సభలు నిర్వహణ
- అప్లికేషన్ ఫారాలు విడుదల చేసిన సీఎం రేవంత్
- పదేళ్లలో ప్రజలపై ఎనలేని భారం మోపారని ధ్వజం
- ప్రజావాణి ఫిర్యాదులే నిదర్శనమన్న ముఖ్యమంత్రి
- కేటీఆర్ అక్రమ సంపాదన కక్కిస్తామని ఉద్ఘాటన
- గ్రామసభల తర్వాత కూడా ఇవ్వొచ్చని సీఎం వెల్లడి
- విజయవాడలో కేసీఆర్ 22 కార్లు దాచారని విమర్శ
- త్వరలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ
- రైతుబంధుపై పరిమితి విధించలేదని స్పష్టీకరణ



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
గత పదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేదని, ప్రజావాణిలో వచ్చిన 24 వేల ఫిర్యాదులే అందుకు ఉదాహరణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం సచివాలయంలో 5 గ్యారెంటీలకు సంబంధించిన ఉమ్మడి దరఖాస్తు పత్రాన్ని సీఎం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు మోయలేని భారాన్ని గత పదేళ్లలో మోపారని అన్నారు. ఒకప్పుడు ప్రజలకు సమస్యలు ఉంటే ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డుగోడలుగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోందన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు తమ మీద మరింత విశ్వాసం కలుగుతుందన్నారు. గతంలో గడీల మధ్య పాలనా నడిచిందని.. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల కోసం వారి వద్దకు వెళ్తుందన్నారు.ఒకప్పుడు సచివాలయం అంటే ఏదో తెలియదని, సచివాలయం లోపల మీడియా సమావేశం ఉంటుందని ఎవరైనా ఊహించారా అని అడిగారు. ఇక మీదట సెక్రటేరియెట్‌లో మీడియా సెంటర్ ఉంటుందన్నారు. మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.కేటీఆర్ లక్ష కోట్ల సంపాదన నుంచి లక్ష రూపాయలు బాధిత మహిళకు ఇచ్చారని, మిగతా సొమ్ము కక్కిస్తామని హెచ్చరించారు.

**గ్రామసభల తర్వాత కూడా...**
గ్రామ సభల తర్వాత కూడా.. దరఖాస్తులు ఇవ్వవచ్చని సీఎం రేవంత్ తెలిపారు. ఎవరి కోసం ఎదురు చూడొద్దు.. ఎవరి దగ్గరకు పోవద్దని సూచించారు. ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీలలో కూడా అప్లికేషన్లు ఇవ్వచ్చని అన్నారు.పతి మండలంలో రెండు గ్రూపులు ఉంటాయని, ఒక గ్రూప్‌కి ఎండీఓ.. మరో గ్రూప్ కి ఎమ్మార్వో బాధ్యత వహిస్తారని క్లారిటీ ఇచ్చారు. దరఖాస్తుతో వివరాలు అందుతాయని ఎన్ని రోజుల్లో పరిష్కారం చేయగలుగుతామనేది తెలుస్తుందన్నారు. మంచి ఆలోచనతో ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు.

**విజయవాడలో కేసీఆర్ 22 కార్లు..**
మూడో సారి ముఖ్యమంత్రి అయిన తర్వాత వాడుకోవడానికి కేసీఆర్ 22 ల్యాండ్ క్రూయిజర్ కార్లు కొన్నారని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ కార్లను విజయవాడలో దాచి పెట్టారన్నారు. ఒక్కో కారు విలువ మూడు కోట్లు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత

మిగతా 3వ పేజీలో...



# రాహుల్ కాళ్లకు మళ్లీ పని!

- సంక్రాంతి నుంచి జోడోయాత్ర -2
- ఈ సారి టూర్‌లో బస్సు చేరిక
- జనవరి 14 తారీఖున ప్రారంభం
- మార్చి 20వ తేదీన ముగింపు
- 14 రాష్ట్రాలు, 6,200 కి.మీ.
- మణిపూర్ టు ముంబై వరకు
- మధ్య, మధ్యన సభలు, సమావేశాలు

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**
వచ్చే ఏడాది జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ రెండో దశ జోడో యాత్ర ప్రారంభించనున్నారు. ఈ సారి ఈ యాత్రకు “భారత్ న్యాయ్ యాత్ర” అనే పేరు పెట్టారు. మణిపూర్ నుంచి ముంబయి వరకూ రాహుల్ పాదయాత్ర చేయనున్నారు. మె-ుత్తం 14 రాష్ట్రాల్లో ఈ యాత్ర కొనసాగనుంది. మార్చి 20న యాత్ర ముగియనుంది. 6,200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. భారత్ జోడో యాత్రలో ఎదురైన అనుభవాలతో రెండో సారి రాహుల్ గాంధీ పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ సారి యువత, మహిళలతో పాటు అన్ని వర్గాలతోనూ ఆయన మాట్లాడతారు. మొత్తం 6,200 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది. మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయా, పశ్చిమ బెంగాల్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా యాత్ర సాగుతుంది. చివరకు మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈ సారి కాలినడకనే కాకుండా బస్‌లో యాత్ర కొనసాగుతుంది.” గతేడాది సెప్టెంబర్ 7వ తేదీన ఫస్ట్ ఫేజ్ జోడో యాత్ర

మిగతా 2వ పేజీలో...

# ఢిల్లీలో పేలుళ్లు

- ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద ఘటన
- విచారణకు దిగిన దర్యాప్తు బృందాలు



- 3వ పేజీలో...

# గులాబీ.. పువ్వు..?



- బీఆర్ఎస్, బీజేపీ మధ్య స్నేహబంధం?
- పార్లమెంట్ ఎన్నికల్లో కలిసే ప్రయాణం
- కమలం..కారు షికారుపై మొదలైన పుకార్లు
- కలిస్తేనే ఇరు పార్టీలకు లాభమనే వాదనలు
- లేదంటే కాంగ్రెస్‌కే మేలు జరుగుతుందని చర్చలు
- బీఆర్ఎస్ అడుగుతుందా? బీజేపీ ఒప్పుకుంటుందా?
- గులాబీ, కాషాయదళాల మధ్య దోస్తీపై గుసగుసలు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హడావుడి ముగిసింది. కాంగ్రెస్ విజేతగా నిలిచింది. బీఆర్ఎస్, బీజేపీలు పరాజితులయ్యాయి. అయితే ఒక్క విజయంతో గెలిచిన వాళ్లు ఐదేళ్లు హాయిగా ఉండే రాజకీయాలు ఇప్పుడు జరగడం లేదు. ఆ రోజుల రాజకీయాలు ఇప్పుడు లేవు. కాంగ్రెస్‌కు అసలు లేవు. ఎందుకంటే బొటాబొటి మెజార్టీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌కు అసలైన విషమ పరీక్షలు ముందున్నాయి. అందులో మొదటిది లోక్‌సభ ఎన్నికలు. అయితే కాంగ్రెస్‌కే కాదు బీఆర్ఎస్, బీజేపీకి కూడా ఈ లోకసభ ఎన్నికలు విషమ పరీక్షే. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగినట్లుగా విడివిడిగా పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. కలిసి పోటీ చేస్తే మాత్రం.. సీన్ మారిపోతుంది. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే చాన్స్ ఉండటంతో ఆటోమేటిక్‌గా దేశీయ సర్వే సంస్థలు తమ ఫలితాలను ప్రకటించడం ప్రారంభించాయి. ఈ సర్వేల్లో నిజాయితీ ఎంత అనేది పక్కన పెడితే కొంత విశ్వసనీ-యత సంపాదించుకున్న సంస్థల్లో సీఓటర్ ఒకటి. తాజాగా ఈ సంస్థ ఓ సర్వేను ప్రకటించింది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి మూడు లోపు, బీఆర్ఎస్‌కు నాలుగైదు సీట్లు వస్తాయని, కాంగ్రెస్‌కు పది ప్లస్ వస్తాయని సీఓటర్ సంస్థ వెల్లడించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితానే తీసుకుని విశ్లేషణ చేస్తే ఇదే రిజల్ట్ వస్తుంది. ఇందులో పెద్ద విషయం ఏమీ లేదు కానీ.. ఇక్కడ అసలు ట్విస్ట్ ఉంది. అదేమిటంటే.. బీఆర్ఎస్, బీజేపీ కలిసి పోటీ చేస్తే పద్నాలుగు సీట్లు వచ్చేలా స్వీప్ చేస్తారని సీఓటర్ సంస్థ చీఫ్ స్పష్టం చేశారు. ఇప్పుడీ విషయం హాట్ టాపిక్ అవుతోంది. లోక్‌సభ ఎన్నికల విషయంలో బీజేపీ చిన్న నిర్లక్ష్యానికి కూడా

మిగతా 2వ పేజీలో...

# ఓటమి స్పీడ్‌బ్రేకర్ లాంటిది

## మాజీ మంత్రి హరీష్‌రావు



**మెదక్, ప్రభాతసూర్యుడు :**
మెదక్ పట్టణంలోని వైస్రాయ్ గార్డెన్స్ లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మాజీ మంత్రి హరీష్ రావు సమావేశానికి హాజరయ్యారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల్లో కష్టపడి పనిచేశారు కృతజ్ఞతలు చెప్పాలనే సమావేశం ఏర్పాటుచేశాం. మెదక్ లో ఓటమి చెందడం దురదృష్టకరం. తక్కువ మెజార్టీతోనే మెదక్ లో ఓడిపోయాం. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఆరు స్థానాలు గెలిచాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో నేను వచ్చి పనిచేసి గెలిపిస్తా. మీరంతా నా కుటుంబ సభ్యులే.. మీకు ఏ ఆపద వచ్చినా నేనుంటా. బీఆర్ఎస్ 20 గంటల కరెంట్ ఇచ్చిందని అసెంబ్లీ లో కాంగ్రెస్ వాళ్లు చెప్పారు. రూ 50 వేల కోట్లు విద్యుత్ శాఖకు ఖర్చు చేసి రైతులకు కరెంట్ ఇచ్చామని అన్నారు. ఏంఎన్ కెనాల్, ఎఫ్ఎన్ కెనాల్ లలో తుమ్మ చెట్లు మొలిస్తే బాగుచేశాం. హైదరాబాద్ కు గోదావరి నీళ్లు తెచ్చి మెదక్ జిల్లాకు సింగూరు జలాలు ఇచ్చాం. ఎప్పుడైనా కాంగ్రెసోళ్లు చెక్ డ్యామ్ లు కట్టినారా. కాళేశ్వరం, కొండపోచమ్మల ద్వారా సాగునీరు ఇస్తున్నాం. కేసీఆర్ అంటే నమ్మకం..బీఆర్ఎస్ అంటే విశ్వాసం. కరోనా వచ్చినా రైతులకు రైతు బంధు వేశా మని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏ ప్రభుత్వ పథకం ఆగలేదు. రైతు బంధు కింద 13 సార్లు రూ. 72 వేల కోట్లు ఇచ్చాం. రైతు భీమా ద్వారా

మిగతా 2వ పేజీలో...

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# గ్రేటర్ జోన్‌లో 340 అద్దె బస్సులకు టెండర్ల ఆహ్వానం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** ;గ్రేటర్ జోన్‌లో 340 అద్దె బస్సులకు టీఎస్ ఆర్టీసీ టెండర్లను ఆహ్వానిస్తోంది. అద్దె ప్రాతిపదికన హైదరాబాద్ రీజియన్‌లో 162, సికింద్రాబాద్ రీజియన్ లో 178 బస్సులు వివిధ రూట్లలో నడిపేందుకుఔత్సహికులైన పారిశ్రామిక వేత్తల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు. టెండర్ల దాఖలు, నియమ నిబంధనలు, సందేహాల నివృత్తి కోసం సంబంఅధికారులతో జూబ్లీబస్ స్టేషన్ రెండో అంతస్తులో ఉదయం 11 గంటలకు ఈ నెల 28న ప్రీ బిడ్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు లిలిలి.బిబతీబిఇ.బివశ్రీజేనిణజీనిజీ.ణనీల.తిని వెబ్ సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు.

# అర్హులైన వారికి రేషన్ కార్డులు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తమ మార్క్ పాలన కోసం మార్పులు చేపట్టింది. ఇదివరకే రెండు గ్యారంటీలకు సంతకాలు చేసి అమలు చేస్తున్నారు. మరోవైపు ప్రజా పాలన అందించే ప్రభుత్వం తమది అంటూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చెబుతున్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ముందుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు ఖరారు చేయలేదని, కసరత్తు చేపట్టామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రేషన్ కార్డులకు నిబంధనలు ఇవేనంటూ ప్రచారం జరగడంతో మంత్రులు ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. తమ ప్రభుత్వం కచ్చితంగా హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు.డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆరు గ్యారంటీలకు సంబంధించి గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ మేరకు ఆయా ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను సైతం నియమించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రజాపాలన నిర్వహణ ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ప్రజల నుంచి



స్వీకరించే దరఖాస్తులను తాము క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఎంతో ప్రయోజనం చూకూర్చేరేషన్ కార్డులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.

**కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలపై చర్చలు..**

గత ప్రభుత్వం అనర్హులకు రేషన్ కార్డులు తొలగించలేదు, కొందరు అర్హులను లబ్దిదారుల జాబితాలో చేర్చలేదన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలపై చర్చలు జరుగుతున్నాయని ఏ నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికకు పాటించాల్సిన నిబంధనలు రూపొందించాల్సి ఉంది. రాష్ట్రంలో ఇదివరకే పింఛను తీసుకుంటున్న వారు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అయితే ఇందిరమ్మ ఇల్లు కావాలనుకునే వారు అర్హులమని భావిస్తే దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఇప్పటివరకు 25వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామ్నారు మంత్రి శ్రీధర్‌బాబు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరగనున్న ప్రజాపాలనలో ప్రతిరోజు రెండు షిఫ్టులలో గ్రామసభల నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కొన్ని నెలలుగా రేషన్ తీసుకోని కార్డులు ఉంచాలా.. తీసేయాలా అనేదానిపై అధికారులతో మంత్రులు చర్చించారు. అర్హులకే రేషన్ కార్డులుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కొన్నిరోజుల కిందట ఆదేశించారు. సంక్షేమ పథకాలకు, రేషన్ కార్డులకు అనుసంధానం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానిస్తే.. కార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉందనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కొత్త కార్డుల జారీకి ఆదాయ పరిమితి ఎంత విధించాలనే దానిపై చర్చించినా నిర్ణయం తీసుకోలేదు. ఈ వారంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. గత 9 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ కాని సంగతి తెలిసిందే.



# ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

**యాచారం మైనార్టీ నాయకులు**

**యాచారం - ప్రభాత సూర్యుడు :** యాచారం గ్రామానికి చెందిన యాచారం మండలం మైనార్టీ నాయకులు బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మైనార్టీ సెల్ నాయకులు ఎండి గౌస్, ఎండి సాజిద్, ఎండి వలి, సయ్యద్ సాలార్, అరుణ్ ప్రసాద్ వైష్ణవి, నందు, హకీమ్, జహంగీర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి స్పీడ్‌బ్రేకర్ లాంటిది

**మొదటిపేజీ తరువాయి..**

రైతు కుటుంబాన్ని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం. రైతు బీమా దండగ అని అసెంబ్లీ లో కాంగ్రెసోళ్లు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెసోళ్లు అసెంబ్లీ లో అన్నీ జుటా మాటలు మాట్లాడుతున్నారు. తెలంగాణ కోసం నేను మెదక్ జైల్లో మూడు రోజులున్న. తెలంగాణ కోసం పోరాడింది బీఆర్ఎస్. తెలంగాణతో బీఆర్ఎస్ ది పేగుబంధం. తెలంగాణ కోసం రాజీనామాలు చేసింది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. తెలంగాణ ప్రజల మీద కమిట్మెంట్ తో ఉన్నది బీఆర్ఎస్ పార్టీ. కాంగ్రెసోళ్లు అధికారం కోసం తహతహలాడుతున్నారు. కాంగ్రెసోళ్లు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా ఏందో చూపిద్దాం. మెదక్ ఎంపీ గెలవడం పక్కా . ఎవరు అధైర్య పడద్దు..భవిష్యత్ మనదే. ఈ ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే. కేసీఆర్ ఏడుపాయల అభివృద్ధికి రూ 100 కోట్లతో జీఓ ఇచ్చారు ..అభివృద్ధి చేస్తారో లేదో చూద్దామని అన్నారు. మెదక్ పట్టణానికి రూ 50 కోట్ల జీఓ ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తాం. సోషల్ మీడియా లో ఫేక్ వార్తలతో బీఆర్ఎస్ పై దుష్ప్రచారం చేస్తున్నారు. మీకు ఏ కష్టమొచ్చినా గంటలో మీ ముందుంటా. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజా క్షేత్రంలో కొట్లాడుదామని అన్నారు.



# గులాబీ.. పువ్వు..?

**మొదటిపేజీ తరువాయి..**

చాన్సివ్వడం లేదు. అన్ని రాష్ట్రాల్లోనూ గట్టి పట్టుతో ప్రయత్నిస్తోంది. తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్ ఉంది. అయితే మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే.. అధికార పార్టీ అడ్వాంటేజ్.. కొత్త మోజు అన్నీ కలిసి కాంగ్రెస్‌కు లాభిస్తుంది. అందుకే.. బీఆర్ఎస్, బీజేపీ కలయికపై చర్చ ప్రారంభమయింది. ఇప్పుడు బీజేపీని బీఆర్ఎస్ ఏమీ అనడం లేదు. గతంలో అయోధ్య రామమందిరంపై కూడా విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు పొగుడుతున్నారు. కవిత మరింత ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని హిందుత్వ వ్యతిరేక శక్తిగా అభివర్ణిస్తున్నారు. పనిలో పనిగా ఇండియా కూటమిపై మండిపడుతున్నారు. బీఆర్ఎస్ ఉద్దేశంతో.. బీజేపీతో పొత్తు పెట్టుకుంటామన్న సందేశం కాకపోయినా.. తాము ఇండియా కూటమివైపు వెళ్లడం లేదనే సందేశం పంపడం కావొచ్చని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ బీజేపీతో కలిసేందుకు ప్రయత్నించారని స్వయంగా ప్రధాని మోదీనే చెప్పారు. పార్టీని కాపాడుకోవాలంటే... బీజేపీకి సన్నిహితం కాక తప్పదన్న భావన కేసీఆర్ గతంలోనే వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారం పోయింది. ఇప్పుడు బీజేపీ హైకమాండ్ నుంచి ప్రతిపాదన వస్తే.. ఖచ్చితంగా పొత్తు పెట్టుకోక తప్పదన్న అంచనాలు ఉన్నాయి. బీజేపీ ఆలోచన ఎలా ఉందో తెలియదు. ఇప్పుడు బీఆర్ఎస్‌కు పోటీగా రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఒకటి రాష్ట్రంలో అధికారంలో ఉంది. మరొకటి కేంద్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలను కేసీఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ గత అనుభవాల కారణంగా ఖచ్చితంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆకర్షిస్తుంది. ఇక బీజేపీ గురించి చెప్పాల్సిన పని లేదు. ఎంత బలమైన పార్టీ అయినా రెండు జాతీయ పార్టీలతో పోరాడటం అంటే.. కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు అంత తేలిక కాదు. ఎందుకంటే పదేళ్ల పాటు అధికారంలో ఉండటం వల్ల అనేక రకాల ఆరోపణల లగేజీ మోసుకు తిరగాల్సి వస్తోంది. సీఎంగా ఉండటం వల్ల.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్టు కాకుండా తప్పించగలిగారని చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు పవర్ పోయింది. ఇప్పుడు నిస్సహాయంగా చూస్తూ ఉండాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం చేసే విచారణల వల్ల మరింత టెన్షన్ ఎదుర్కోవాలి. అందుకే ఇప్పుడు ఏదో ఓ జాతీయ పార్టీతో కేసీఆర్ అవగాహనకు రావాల్సి ఉంటుంది. నిన్నా మొన్నటి దాకా జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్‌కు రెండు




చాయిస్‌లు ఉన్నాయి. రెండు పార్టీల్లో దేనితోనైనా కలిసే అవకాశం ఉంది. కానీ ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల ఆ పార్టీతో కలిసే అవకాశం ఉండదు. అలా కలిస్తే నేరుగా బీజేపీ నోట్లో చిక్కినట్లే. ఇక మిగిలింది బీజేపీతో కలవడమే . అలా కలిస్తే పార్టీని కాపాడుకోగలరా అంటే.. తాత్కాలికంగా అన్న సమాధానం వస్తుంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న మరు క్షణం బీఆర్ఎస్ సైజ్ తగ్గిపోతుంది. బీఆర్ఎస్ బలహీనపడిపోతుంది. మెల్లగా ఆ పార్టీ ప్రాధాన్యాన్ని కోల్పోతుంది. ఓ రకంగా బీజేపీనే మొత్తం లాగేస్తూ పోతుంది. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్‌ను బీజేపీ నిర్వీర్యం చేసినా ఆశ్చర్యం లేదు. ఎలా చూసినా.. బీఆర్ఎస్‌కు అత్యంత కఠినమైన పరిస్థితులు ఉన్నాయని అనుకోవచ్చు. ఇప్పుడు రెండే ఆప్షన్లు ఉన్నాయని అందులో ఒకటి ఒంటరిగా రెండు జాతీయ పార్టీలతో ఫైట్ చేయడం.. రెండోది.. బీజేపీతో కలవడం. రెండు ఆప్షన్లు కూడా రెండు వైపులా పదునున్న కత్తిలాంటివే. కేసీఆర్‌కు ఇది అత్యంత గడ్డు పరిస్థితి. బీజేపీ పొత్తు పెట్టుకోవాలని హుకుం జారీ చేస్తే తిరస్కరించలేని నిస్సహాయ స్థితిలో ఇప్పుడు బీఆర్ఎస్ ఉంది. అయితే బీఆర్ఎస్ ను కాపాడుకోనడానికి కేసీఆర్‌కు ఇక్కడ ఓ ఆప్షన్ ఉంది. తెలంగాణ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుని పోటీ చేసిన తర్వాత ప్రభుత్వాన్ని మార్చేందుకు సహకరించాలని.. తెలంగాణలోనూ బీఆర్ఎస్, బీజేపీ కూటమి ఏర్పాటుకు సహకరించాలని కోరే అవకాశం ఉంది. ఈ ఒప్పందంతో కేసీఆర్ పొత్తు పెట్టుకుంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఏకపక్ష విజయం సాధిస్తే కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టవచ్చు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి సంప్రదింపులు జరుగుతున్నాయో స్పష్టత లేదు. రాజకీయాలు డైనమిక్‌గా మారిపోతున్నాయి. ఎప్పుడు ఏదైనా జరగవచ్చని అనుకోవచ్చు.





# మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన వనపర్తి నాయకులు

**యాచారం - ప్రభాత సూర్యుడు :**

నంది వనపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నెర్రే శ్రీశైలం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. 30వ తేదీన జరగబోయే గ్రామసభ గురించి చర్చించారు. నంది వనపర్తి పెద్ద గ్రామపంచాయతీ అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ అడ్వకేట్ యాదయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నెర్ర భాష, మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, గడల మల్లయ్య, పంది రాములు,సాజిద్, సాహిద్, ముచ్చర్ల యాదగిరి, బాబర్, సాయికిరణ్, వెంకటేష్, శేఖర్ యాదవ్, శ్రీను, జంగయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నేడే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కొత్త కురుమ మంగమ్మ శివకుమార్**

**తురకయంజాల్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది. ఈ సందర్భంగా కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శ్రీకారం చుట్టబోతున్నారు. తురకయంజాల్ మున్సిపాలిటీలోని 21 వ వార్డుకు సంబంధించిన వారు శ్రీరామ్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం వద్ద ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు సంబంధించిన అప్లికేషన్స్ చేసుకోవచ్చని, అప్లై చేసుకునేవారు తమ ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, పాస్ ఫోటో , అప్లై చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారు కూడా అప్లై చేసుకోవచ్చని తెలిపారు.

# రాహుల్ కాళ్లకు మళ్లీ పని!

**మొదటిపేజీ తరువాయి..**

కన్యాకుమారి నుంచి మొదలైంది. దాదాపు 12 రాష్ట్రాల మీదుగా 4 వేల కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర కశ్మీర్‌లో ముగిసింది. దాదాపు 136 రోజుల పాటు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారు. అయితే...ఫస్ట్ ఫేజ్‌లో పూర్తిగా పాదయాత్ర చేశారు రాహుల్ గాంధీ. ఈ సారి మాత్రం హైబ్రిడ్ మోడ్‌లో సాగనుంది. అంటే...కొంత దూరం వరకూ నడక ద్వారా ఆ తరవాత వాహనాల్లో యాత్ర చేయనున్నారు.ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ మరోసారి ఆత్మపరిశీలనలో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా పుంజుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ రెండోసారి జోడో యాత్ర నిర్వహించనున్నారు.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## మంథనిలో కన్నులపండువగా అయ్యప్ప శోభాయాత్ర



**మంథని, ప్రభాత సూర్యుడు :** మంథని పట్టణ కేంద్రంలో బుధవారం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించినట్టుగానే ఈ సంవత్సరం కూడా ఆరట్టు ఉత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలోని అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని మంథని పట్టణంలోని గోదావరి నదికి ఊరేగింపుగా తీసుకెళ్లి గురుస్వామి భద్రయ్య, ఆలయ అర్చకులు నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో చక్రస్నానం నిర్వహించారు. అనంతరం మందిరం నుంచి అయ్యప్ప స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అయ్యప్ప స్వామి దీక్ష పరులు ఊరేగించారు. అయ్యప్ప నామస్మరణతో వీధుల గుండా అయ్యప్ప స్వామి ఆలయం వరకు అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు.



## శబరిమలలో భారీగా రద్దీ

**తిరువనంతపురం, ప్రభాతసూర్యుడు :**
శబరిమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. భక్తులకు ఎలాంటి సౌకర్యం కలుగకుండా ఉండేందుకు అధికారులు, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. అయ్యప్ప దర్శనానికి 15 గంటలకు పైగా సమయం పడుతోంది. ఇప్పటి వరకు దాదాపు 32 లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. 40 రోజుల్లో శబరిమలకు 204 కోట్ల ఆదాయం సమకూరింది. కానుకల రూపంలో 64 కోట్లు వచ్చినట్టు ట్రావెన్ కోర్ ప్రకటించింది. మరోవైపు వర్చువల్ క్యూ బుకింగ్‌ల సంఖ్య 90 వేలు దాటింది. స్పాట్ బుకింగ్‌లతో దాదాపు 10,000 మంది భక్తులు రావడంతో రానున్న రెండు రోజుల్లో లక్ష మందికి పైగా భక్తులు శబరిమలకు రానున్నారు. దీంతో పాటు దాదాపు 20 వేల మంది ఎలాంటి బుకింగ్ లేకుండానే శబరిమలకు చేరుకుంటున్నారు. అయ్యప్ప దర్శనానికి 15గంటలకు పైగా సమయం పడుతోంది.మరోవైపు రద్దీ అంతకంతకూ పెరుగుతోంది.– పంబ వరకు దారులు కిక్కిరిసిపోతున్నాయి. దీంతో పెద్ద ఎత్తున వస్తున్న భక్తులకు దర్శనం కల్పించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇక అయిదు చోట్ల అయ్యప్ప భక్తుల వాహనాలను అడ్డుకుంటున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. పాలా, పొన్‌కున్నం, ఏటుమనూరు, వైకోమ్, కంజిరిపల్లిలో వాహనాలను అడ్డుకుంటున్నట్టు వివరించింది. వాహనాలను అడ్డుకునే సమయంలో భక్తులకు సరిపడా ఆహారం, నీరు అందేలా చూడాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అవసరమైతే పోలీసు ఉన్నతాధికారులు నేరుగా జోక్యం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం ఈ విషయంలో సక్రమంగా సమన్వయం చేసుకోవాలని సూచించింది.కేరళ హైకోర్టు ఆదేశాల క్రమంలో ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు దృష్టిసారించారు. రద్దీ దృష్ట్యా వాహనాలను ఆపితే ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఆదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డ్రోన్ల సహాయంతో ఎక్కడికక్కడ పరిస్థితులను పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు చేపడుతున్నారు పోలీసులు. రద్దీని క్రమబద్ధీకరించేలా చర్యలను ముమ్మరం చేశారు.

## షకీల్ కొడుకు కోసం లుకౌట్ నోటీసులు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు మరిన్ని చిక్కుల్లో పడుతున్నట్టు కనిపిస్తోంది. హైదరాబాద్‌లో ప్రజా భవన్ వద్ద ర్యాష్ డ్రైవింగ్ కేసులో ఇరుక్కున్న సోహెల్ ఇప్పుడు విదేశాలకు పారిపోయినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయన కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ముంబయి ఎయిర్ పోర్టు నుంచి దుబాయ్ పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు. అందుకే సోహెల్ కోసం లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. ఘటన జరిగిన తర్వాత ఆయన్ని పట్టుకోవడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. మూడు రోజుల నుంచి ప్రయత్నించా ఫలితం లేకపోయింది. చివరకు పారిపోయినట్టు తేల్చారు. అందుకే లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. షకీల్ తనయుడు సోహెల్ హైదరాబాద్ ప్రజా భవన్ వద్ద శనివారం ) అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. ఓ బీఎండబ్ల్యూ కారుతో అక్కడ ఉన్న బారికేడ్లను తొక్కుకుంటూ వెళ్లారు. అనంతరం కేసు నుంచి తప్పించుకునేందుకు డ్రైవర్‌ను లొంగిపోమని చెప్పి పంపించాడు. అయితే సీసీ టీవీ ఫుటేజ్‌తో పాటు స్థానికులను విచారించిన పోలీసులు డ్రైవింగ్ చేస్తుంది డ్రైవర్ కాదని సోహెల్ అని గుర్తించారు. కారు బీభత్సం సృష్టించిన ఘటనలో సోహెల్ పేరును నిందితుల జాబితాలో చేర్చారు. ఈ విషయాన్ని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే తనయుడ్ని తప్పించారని ప్రచారం ఉన్నందున స్వయంగా డీసీపీ దీనిపై




వివరణ ఇచ్చారు. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు సోహెల్ అని చెప్పారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని.. మిగతా వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లుగా డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. గతంలో కూడా ఓ ప్రాంతంలో కారుతో విధ్వంసం సృష్టించి సాహెల్ ఒకరి మృతికి కారణమయ్యాడని డీసీపీ పేర్కొన్నారు. ప్రజాభవన్ ఎదురుగా రోడ్డుపై న్యూ ఇయర్ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్స్ ఉన్నాయని, వాటిని అతి వేగంగా వచ్చి అతను కారుతో ఢీకొన్నాడని వివరించారు. ఆ సమయంలో కారులో ఇద్దరు యువకులతో పాటు ఇద్దరు యువతులు ఉన్నారని చెప్పారు. వీళ్లంతా కాలేజీ స్టూడెంట్స్ అని చెప్పారు. అయితే, ఈ కేసు నమోదు సమయంలో అసలు నిందితుడైన బోధన్ మాజీ ఎమ్మెల్యేను మరొకరి పేరును చేర్చినట్టు ఆరోపణలు వచ్చాయి. పంజాగుట్ట పోలీసులు మాత్రం.. డ్రైవింగ్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని వైద్యపరీక్షల నిమిత్తం ట్రాఫిక్ పోలీసులకు అప్పగించినట్టు చెప్పారు. కానీ, ప్రమాద సమయంలో కారు ఆగగానే అందులో నుంచి ఒకరు పరారయ్యారని చెప్పారు. మరో యువకుడిని పట్టుకున్నారు. అతడిని పరీక్షించి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి.. మద్యం తాగలేదని గుర్తించారు. అయితే, మాజీ ఎమ్మెల్యే ఆదేశంతో తన కుమారుడి ఇంట్లో పనిచేసే డ్రైవర్ తానే కారును డ్రైవ్ చేసినట్లుగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి లొంగిపోయాడని పోలీసులు తెలిపారు. అసలు నిందితుణ్ని తప్పించడం కోసం డ్రైవర్ ను లొంగిలోపోయేలా చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. డిసెంబరు 23న అర్ధరాత్రి దాటాక 2.45 గంటల సమయంలో అత్యంత వేగంతో ఓ బీఎండబ్ల్యూ కారు (TS 13 ,T 0777) ప్రజాభవన్ ఎదుట ట్రాఫిక్ నియంత్రణ కోసం అడ్డుగా ఉంచిన బారికేడ్లను ఢీకొట్టి ముందుకు వెళ్లింది. ఈ ఘటనలో బారికేడ్లు పూర్తిగా ధ్వంసం కాగా, వాహన వేగానికి కారు ముందు భాగం బాగా దెబ్బతిన్నది.ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రమాదం తర్వాత సోహెల్‌ను పోలీసులు అరెస్టు చేశారని చెబుతున్నారు. స్టేషన్‌కు తరలించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే షకీల్ అనుచరులు వచ్చి సోహెల్‌ను విడిపించుకొని వెళ్లారని అంటున్నారు. ఈ దృశ్యాలన్నింటినీ చూసిన ఉన్నతాధికారులు సీఐ దుర్గారావును సస్పెండ్ చేశారు.

## ఢిల్లీలో పేలుళ్లు

- **ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద ఘటన**
- **విచారణకు దిగిన దర్యాప్తు బృందాలు**

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :** ఢిల్లీలోని ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద పేలుడు ఘటన అలజడి సృష్టించింది. ఇది కచ్చితంగా ఉగ్రదాడే అని ఇజ్రాయెల్ ఇప్పటికే తేల్చి చెప్పింది. భారత్‌లో ఉన్న ఇజ్రాయేల్ పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మార్కెట్‌లతో పాటు రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తిరగొద్దని చెప్పింది. ఇజ్రాయేల్ దేశానికి సంబంధించిన చిహ్నాలనూ ఎక్కడా ప్రదర్శించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సోషల్ మీడియాలోనూ ఎలాంటి పోస్ట్‌లు పెట్టకూడదని చెప్పింది. డిసెంబర్ 26న సాయంత్రం చాణక్యపురిలో ఉన్న ఎంబసీ వద్ద ఈ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని అధికారులు వెల్లడించారు. ఈ పేలుడు సంభవించిన ప్రాంతానికి సమీపంలోనే ఓ లెటర్ దొరికింది. ఇజ్రాయేల్ అంబాసిడర్‌ని తిడుతూ ఆ లేఖ రాశారు. ఘటనా స్థలానికి ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్‌తో పాటు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ చేరుకుని అన్ని విధాలుగా పరిశీలించింది. సిబ్బంది కూడా అన్ని విధాలుగా దర్యాప్తు మొదలు పెట్టింది. ఔఎంతో పాటు ఔౌఉ కమాండోలు, ఫోరెన్సిక్ టీమ్, డాగ్ స్క్వాడ్ కూడా విచారణకు సహకరిస్తోంది. పోలీస్ టీమ్స్‌తో పాటు అజీనితినివ జనితిబి విచారణ జరుపుతోంది. ప్రాథమికంగా ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం తెలియకపోయినా... జెండాలో పెట్టి ఉన్న లెటర్‌ని మాత్రం స్వాధీనం చేసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటనపై ఇజ్రాయేల్ విదేశాంగ మంత్రి స్పందించారు. ఈ ఘటనలో ఎంబసీలోని సిబ్బంది ఎవరూ గాయపడలేదని ధ్రువీకరించారు.

ఇజ్రాయేల్ సెక్యూరిటీ ఫోర్సెస్ విచారణకు పూర్తి సహకారం అందిస్తున్నట్టు స్పష్టం చేశారు. గాజాపై ఎయిర్ స్ట్రైక్‌ల తీవ్రతను అంతకంతకూ పెంచుతోంది ఇజ్రాయేల్ సైన్యం. ఇప్పటికే గాజా పూర్తిగా ధ్వంసమైంది. బిల్డింగ్‌లు నేలమట్టమయ్యాయి. వేలాది మంది ప్రజలు అక్కడి నుంచి వలస వెళ్లిపోతున్నారు. అక్టోబర్ 7న హమాస్ దాడులతో మొదలైన ఈ విధ్వంసం ఇంకా కొనసాగుతోంది. అయితే...హమాస్‌ని అంతం చేయడానికి ఇజ్రాయేల్



"ఆబీఎఎ ఃనీఎఎబ"ని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నట్టు అమెరికా నిఘా వర్గాలు వెల్లడించాయి. అమెరికా చెందిన ఆతితీవఞబినీతీ నీట ఔజీబితినీనిజీశ్రీ ఎనిబివశ్రీశ్రీతిణవనిఞవ ఆఫీస్ ఈ రిపోర్ట్‌ని విడుదల చేసింది. అఔఔ వెల్లడించిన వివరాల ప్రకారం...ఇజ్రాయేల్ చేసిన దాడుల్లో 45% మేర ఎయిర్ స్ట్రైక్స్ ఉన్నాయి. ఇందుకోసం దాదాపు 29 వేల ఆయుధాలను వినియోగించింది. అయితే..ఈ దాడుల తీవ్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారీ మొత్తంలో ప్రాణనష్టం నమోదయ్యే ప్రమాదముందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. జనసాంద్రత ఎక్కువగా ఉండే గాజాపై ఇలాంటి దాడులు చేయడం వల్ల ఎక్కువ మంది పౌరులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదముంది. ఈ దాడులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు.



## దరఖాస్తుల దండోరా..

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయం తెలియడా నికే తనకు చాలా సమయం పట్టిందన్నారు. ఇలా ఖజానాను ఇష్టం వచ్చినట్లుగా ఉపయోగించుకున్నారని మండిపడ్డారు.

### త్వరలో 2 లక్షల ఉద్యోగాలు

నిరుద్యోగులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేస్తామని చెప్పారు. డిసెంబర్ 9, 2024 లోగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం నియమించిన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డితో పాటు కమిషన్ సభ్యులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాజీనామా చేశారు. వారి రాజీనామాలు గవర్నర్ తమిళిసై ఆమోదించిన మరుక్షణమే కొత్త చైర్మన్, సభ్యులను నియమిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నియామకాలు చేపడతామని, ఎవరూ ఆందోళన చెందొద్దని నిరుద్యోగులకు సూచించారు.

### రైతుబంధుపై పరిమితి విధించలేదు

రైతు బంధు పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బుల జమ చేయటంపై వస్తున్న విమర్శలపై స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ డిసెంబర్ 20వ తేదీ నుంచి మార్చి 30వ తేదీ వరకు విడతల వారీగా డబ్బులు జమ చేస్తూ వచ్చారన్నారు. ఈ సారి డిసెంబర్ 9వ తేదీనే రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇప్పుడు ఎందుకు గాయ్ గాయ్ చేస్తున్నారంటూ కేటీఆర్, హరీశ్‌రావుకు చురకలు అంటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చూస్తే.. ఖాళీ కుండలే ఉన్నాయి.. కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మొత్తం ఊడ్చుకుని వెళ్లిందంటూ స్పష్టం చేశారు. మేం లంకె బిందెలు అని వస్తే.. ఖాళీ గిన్నెలు కనిపిస్తున్నాయని.. ఇప్పుడు అంతా సెట్ రైట్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుతానికి రైతు బంధుకు సంబంధించి ఎలాంటి పరిమితి లేదన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## టె(న్)ండర్!

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు తెలంగాణ కాషాయ నేతలు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది కేవలం ఒకే ఒక అసెంబ్లీ స్థానం. కానీ ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా నాలుగు ఎంపీ స్థానాల్లో జెండా ఎగరేసింది. ఇప్పుడు ఏకంగా 8 ఎమ్మెల్యే సీట్లు గెలవడం, 19 నియోజకవర్గాల్లో సెకండ్ ప్లేస్ రావడంతో, పార్లమెంట్ ఎన్నికలపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది కమలం పార్టీ. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ డిజిట్ సాధించడమే లక్ష్యంగా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. ఈ ఎన్నికలకు రోడ్ మ్యాప్ ఇచ్చేందుకు హైదరాబాద్ బాట పట్టారు బీజేపీ అగ్రనేత అమిత్ షా. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను గెలుచుకునేలా పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేయడమే అమిత్ షా టూర్ టార్గెట్. పార్టీ ఫుల్ స్వింగ్‌లో ఉన్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో క్యాష్ చేసుకునే వ్యూహాలు రచిస్తున్నారు అమిత్ షా. అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లను సాధించడంతో పాటు, 19 చోట్ల రెండో స్థానంలో నిలిచింది బీజేపీ. ఇక ఓటింగ్ శాతం కూడా భారీగా పెరిగింది. గత ఎన్నికల్లో 7 శాతం ఉన్న ఓటింగ్, ఈసారి 14 శాతం ఓటు బ్యాంక్‌ను సొంతం చేసుకోగలిగింది. దీంతో పార్టీ కేడర్‌లో ఎప్పుడూ లేని ఉత్సాహం కనిపిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ టికెట్‌కి భారీగా డిమాండ్ ఏర్పడింది. ఒక్కో సీటు కోసం మూడు నుంచి ఐదుగురు నేతలు పోటీ పడుతున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో పాత నేతలు, సీనియర్ లీడర్లు ఓడిపోయారు. రాజాసింగ్ మినహా గెలిచిన వారంతా కొత్తవారే. దీంతో ఎంపీ సీట్లను సైతం కొత్త వారికే ఇవ్వాలనే ప్రతిపాదనను హైకమాండ్ పరిశీలిస్తోంది. సీనియర్ నేతలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు ఓడిపోవడంపై అధిష్ఠానం లోతుగా విశ్లేషిస్తోంది. నలుగురు సిట్టింగ్ ఎంపీల్లో ఒకరిద్దరిని పక్కనబెట్టడం, లేదంటే వేరే చోటుకి మార్చే అవకాశం ఉందని పార్టీలోనే చర్చ జరుగుతోంది. కరీంనగర్ ఎంపీ స్థానానికి గుజ్జుల రామకృష్ణా రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారట. తన సామాజికవర్గం ఓట్లను బూచిగా చూపించి టికెట్ కొట్టేసే ప్రయత్నాల్లో ఉన్నారట. ఇది బండి సంజయ్ వర్గానికి మింగుడు పడటం లేదట. ఇక ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు స్థానానికి పలువురు ఎసరు పెడుతున్నారట. అక్కడ రమేశ్ రాథోడ్, రాథోడ్ బాపూరావులు టికెట్ కోసం లాబీయింగ్



మొదలెట్టేశారట. మొన్నటి ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లాలోనే బీజేపీకి మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఎనిమిదిలో నాలుగు సీట్లు ఇక్కడ నుంచే వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ ఎంపీ సీటు ఖచ్చితంగా గెలిచే అవకాశం ఉందని భావించిన నేతలు టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారట.ఇక వరంగల్ నుంచి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను పోటీ చేయించనున్నారనే ప్రచారం సాగుతోంది. భువనగిరి నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యకే తిరిగి టికెట్ దక్కనుందనే ప్రచారం పార్టీలో ఉన్నా, ఇదే సీటుపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి కన్నేశారట. మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ, జితేందర్ రెడ్డి, తల్లోజు ఆచారి రేసులో ఉన్నారు. మెదక్ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావుతో పాటు ఈటెల రాజేందర్ కూడా సై అంటున్నారు. హైదరాబాద్ నుంచి భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ భగవంతరావు పోటీకి సిద్ధంగా ఉన్నారట. ఇక నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్, సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. సమీకరణాలు, బలాబలాలు లెక్కలు వేసుకుని పక్కాగా అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో ఉందట పార్టీ అధిష్టానం. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా కాకుండా ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించారు. ఇందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై రాష్ట్ర క్యాడర్ నుంచి అభిప్రాయాలు తీసుకుని ఢిల్లీ వెళ్తారట అమిత్ షా.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## 14 రోజులకు రూ.1.86లక్షలు

### వేములవాడ రాజన్న హుండీ ఆదాయం



**సిరిసిల్ల, ప్రభాతసూర్యుడు :** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో 14 రోజుల హుండీ లెక్కింపు జరిగింది. నగదు రుపెనా ఒక కోటి 86 లక్షల 42 వేల 959 రూపాయలు, బంగారం 360 గ్రాములు, వెండి 14 కిలోల ఆదాయం సమకూరిన్నట్లు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. రాజన్నను ప్రతిరోజు వేలాది మంది భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఆర్జిత సేవల ఆదాయం కాకుండా కేవలం హుండీ ద్వారానే దాదాపు ఒక కోటి 86 లక్షల రూపాయలు ఆదాయం సముకూరిన్నట్లు ఈవో చెప్పారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితోపాటు స్వచ్ఛంద సేవ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ఎస్పిఎఫ్ సిబ్బంది సీసీ కెమెరాల ద్వారా హుండీ కౌంటింగ్ పర్యవేక్షించారు.



# నిమిషంన్నర లోపే..!


- రాములోరి ప్రతిష్ఠకు మంచిగడియలు
- విగ్రహ ప్రాణప్రతిష్ఠకు 84 సెకన్లే సమయం
- ఆ మేరకు జరుగుతున్న సన్నాహాలు
- అయోధ్యకు చేరుకుంటున్న సరంజామా
- నేపాల్ నుంచి రానున్న ప్రత్యేక కానుకలు
- తమిళనాడు నుంచి గంటలు తరలింపు
- హైదరాబాద్‌లో తయారవుతున్న తలుపులు
- వివిధ రాష్ట్రాల నుంచి తరలనున్న పూజా సామగ్రి
- జనవరి 22న పూజలందుకోనున్న అయోధ్య రాముడు



**లక్నో, ప్రభాతసూర్యుడు :**
అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధవ-వుతోంది. వచ్చే ఏడాది జనవరి 22న రామమందిరం ప్రారంభం కానుంది. భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా నాగర శైలిలో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి ఆలయ కమిటీ భారీగా ఏర్పాట్లు చేస్తోంది. 2024, జనవరి 22న అయోధ్య మందిరం గర్భగుడిలో.. రాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. ఆ రోజు 84 సెకన్లపాటు శుభ ఘడియలు ఉన్నాయని పండితులు తెలిపారు. ఆ సమయంలో అయోధ్య మందిరంలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ జరిగితే దేశం పేరు మారు మోగిపోతుందని వెల్లడించారు. జనవరి 22 వ తేదీ మధ్యాహ్నం 12:29:08 సెకన్ల నుంచి 12:30:32 సెకన్ల మధ్య అత్యంత శుభ ఘడియలు ఉన్నాయి. అయోధ్యకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అద్భుతాలు తరలివెళ్తున్నాయి. విదేశాల నుంచి కూడా కానుకలు రానున్నాయి.తమిళనాడు నమక్కల్ నుంచి 42 గుడి గంటలు అయోధ్యకు బయలుదేరాయి. భారీ లారీలో వీటిని తరలిస్తున్నారు. గుడి గంటలను చూసేందుకు భక్తులు తరలి వస్తున్నారు. ఈ గంటలు సుమారు 2 టన్నుల బరువు కలిగి ఉన్నాయి. వీటిలో అయోధ్యరామాలయ గర్భాలయంపై మోగనున్న ప్రధాన గంట కూడా ఉంది. దాని బరువు 2.5 టన్నులు. దీనిని కూడా తమిళనాడులోనే తయారు చేశారు.ఇక అయోధ్య రామాలయంలో రామయ్యకు ఇవ్వనున్న మొదటి హారతికి, మహాయజ్ఞానికి స్వచ్ఛమైన దేశీ ఆవు నెయ్యిని పంపుతూ మ-రోసారి జోధ్ పూర్ వాసులు రామ భక్తుల మదిలో చిరస్థాయిగా నిలుస్తున్నారు. రామయ్య కొలువుదీరనున్న ఆలయంలో దేశీ ఆవు నెయ్యితో తొలి అఖండ దీపం వెలిగిస్తారు. శ్రీరాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేసే సందర్భంగా నిర్వహించే మహా యజ్ఞంలో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ నుంచి తీసుకొచ్చే నెయ్యితోపాటు హవన సామగ్రినే నైవేద్యంగా సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి జోధ్‌పూర్‌కు చెందిన యువ సాధువు ఓం సాందీపని మహారాజ్ శ్రీకారం చుట్టారు. ఇంటింటా సేకరించిన ఈ నెయ్యిని ప్రత్యేకంగా సిద్ధం చేసిన 108 ఎద్దుల రథాల్లో అయోధ్యకు తరలించనున్నారు. ఇందుకు 216 ఎద్దులను ఉపయోగించనున్నారు. ఈ రథాల్లో నెయ్యితోపాటు యజ్ఞం హవనంలో సమర్పించే ఒప్పందాలు, హవన సామగ్రిని అయోధ్యకు తరలించనున్నారు.అయోధ్య రాముడికి సూరత్ కు చెంది ఓ వజ్రాల వ్యాపారి రామాలయ నమూనాతో వజ్రాల కంఠాభరణాన్ని రూపొందించి కానుకగా ఇవ్వబోతున్నాడు. గుజరాత్‌లోని వడోదరకు చెందిన బిహాభాయ్ భర్వాద్ అనే రామభక్తుడు 108 అడుగుల భారీ అగర్ బత్తీని రామాలయానికి కానుకగా ఇవ్వబోతున్నాడు. 3.5 అడుగుల వెడల్పు, 108 అడుగుల పొడవుతో భారీ అగరుబత్తిని తయారు చేశాడు. ఈ అగర్ బత్తి నెలన్నర వరకు వెలుగుతుంది. దీని తయారీలో యజ్ఞంలో ఉపయోగించే వివిధ పదార్థాలను ఉపయోగించారు. ప్రొటోకాల్ ప్రకారం సుమారు 3,500 గ్రాముల బరువున్న ఈ ధూపదీపాన్ని రోడ్డు మార్గంలో రథంలో తీసుకుని జనవరి 1న ఉదయం 10 గంటలకు వడోదర నుంచి అయోధ్యకు బయలుదేరుతారు. తాళాల సిటీగా చెప్పే ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌కు చెందిన సత్యప్రకాశ్ శర్మ రాములోరి భక్తుడు. తాళాల తయారీలో నిపుణుడు. అయోధ్య రామమందిరం కోసం ఈయన ప్రపంచంలోనే అతి పెద్ద తాళం తయారు చేశాడు. ఈ తాళం బరువు 400 కేజీలు. అయోధ్య ఆలయాన్ని పరిగణలోకి తీసుకొని పది అడుగుల ఎత్తు, 4.5 అడుగులు వెడల్పు, 9.5 అడుగుల మందంతో తయారు చేశాడు. ఈ తాళాన్ని తెరిచేందుకు ఉపయోగించే తాళం చెవి సైజు నాలుగు అడుగుల పొడవు ఉంది. సత్యప్రకాశ్ ఈ తాళాన్ని అయోధ్య రామాలయానికి తరళించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నేపాల్ నుంచి కూడా అయోధ్య రాముడికి కానుకలు అందనున్నాయి. నగలు, పట్టు వస్త్రాలు, స్వీట్లతో కూడిన పలు వస్తువులను శ్రీరాముడికి సమర్పించనున్నారు. ఇందుకోసం జనక్‌పుర్‌ధామ్-అయోధ్యధామ్ యాత్రను చేపట్టనున్నారు. నేపాల్‌లో జనవరి 12న ఈ యాత్ర ప్రారంభమవుతుంది. జనవరి 20న అయోధ?యకు చేరుకుంటుంది. వాళ్లు తెచ్చిన కానుకలను శ్రీరామజన్మబూమి రామమందిరం ట్రస్టుకు అందించంతో యాత్ర ముగుస్తుంది. గతంలో నేపాల్‌లోని కలిగంధకి నదీ తీరంలో లభించే సాలగ్రామ శిలలను సేకరించి శ్రీరాముడి విగ్రహాన్ని నిర్మించడానికి అయోధ్యకు పంపిన సంగతి తెలిసిందే. బీహా-ర్‌లోని మిథిల నుంచి కూడా రాముడికి కానుకలు అందనున్నాయి.జనవరి 22న రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు ఈనెల 30న అయోధ్యకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో శ్రీరామ్ విమానాశ్రయం నుంచి అయోధ్యరామ్ రైల్వే స్టేషన్ వరకు రోడ్‌షో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను స్థానిక అధికారులు రూపొందిస్తున్నారు. శ్రీరామ్ ఎయిర్‌పోర్టు సమీపంలోని మైదానంలో నిర్వహించే మోదీ ర్యాలీకి సంబంధించిన బ్లూప్రింట్‌ను ఇప్పటికే సిద్ధం చేశారు. ఇదిలావుండగా అయోధ్యలోని నూతన రామాలయ ప్రారంభోత్సవ వేడుకలకు వచ్చే భక్తులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు చెందిన 165 మంది వైద్యులు సేవలందించనున్నారు. జనవరి 15 నుంచి 30వ తేదీ వరకు నిత్యం నలుగురు డాక్టర్లు భక్తులకు సేవలందించేలా ఏర్పాట్లు చేశారు.

## భారత్‌లో పెరుగుతున్న కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :** దకొవిడ్ కొత్త వేరియంట్ చాలా వేగంగా వ్యాప్తి చెందుతోంది. క్రమంగా బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ కేసులు పెరగడమే ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటి వరకూ 63 మందికి కొవిడ్ కొత్త వేరియంట్ ఏఔ.1 సోకినట్టు అధికారులు వెల్లడించారు. ఒక్క గోవాలోనే 34 మంది బాధితులున్నారు. ఎఔాంఅూఉ ఈ విషయం వెల్లడించింది. ఇప్పటికే కొన్ని కొవిడ్ శాంపిల్స్‌ని జీనోమ్ సీక్వెన్సింగ్ చేస్తోంది. కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 7, కేరళలో 6, రాజస్థాన్‌లలో 5 కేసులు, తమిళనాడు నుంచి 4, తెలంగాణలో రెండు కేసులు నమోదయ్యాయి. అటు కేరళలోనూ కొవిడ్ వేగంగా వ్యాపిస్తోంది. గత 24 గంటల్లోనే కేరళలో 409 కరోనా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా 4,170 యాక్టివ్ కేసులుండగా అందులో 3,096 కేసులు కేరళలోనే నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం కర్ణాటకలో 122 కేసులు నమోదు కాగా ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు.





## మింట్ కంపౌండ్‌లో కారు దగ్ధం

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** హైద్రాబాద్ మింట్ కాంపౌండ్ లో రోడ్డుపై వెళ్తున్న ఓ కార్ లో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ కారు ఆపి బయటికి వచ్చేసాడు. ఘటనలో కారు పూర్తిగా దగ్ధం అయింది. సంఘటన స్థలానికిచేరుకున్న జీహెచ్ ఎంసి వాటర్ ట్యాంకర్, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## తల్లీకూతుళ్లు ఆత్మహత్య

**మందమర్రి, ప్రభాతసూర్యుడు :** తల్లి కూతుళ్ళు ఆత్మహత్య చేసుకున్న ఘటన మందమర్రి పట్టణంలో చోటు చేసుకుంది.. స్థానిక దీపక్ నగర్ కు చెందిన అప్పడాల వ్యాపారి సతీమణి ధనలక్ష్మి, కూతురు జీవన ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒకే కుటుంబం లో తల్లీ కూతురు మృతి చెందడతో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి, వీరి ఆత్మహత్య సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఆత్మహత్యలకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## జిన్నారం తహసీలాఫీసుకు కరెంట్ కట్

**సంగారెడ్డి, ప్రభాతసూర్యుడు :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం తహసీల్దార్ కార్యాలయంలో పవర్ కట్ అయింది. జిన్నారం తహశీల్దార్ కార్యాలయానికి 9లక్షల రూపాయలు కరెంట్ బిల్లు పెండింగులో ఉండడంతో విద్యుత్ అధికారులు కరెంట్ కట్చేసారు. గత 5 సంవత్సరాలు నుండి కరెంట్ బిల్లు కట్టలేదని సమాచారం. కరెంట్ లేకపోవడంతో ఉదయం నుండి ఎక్కడి పనులు అక్కడే పనులు నిలిచిపోయాయి. బకాయి బిల్లు చెల్లిస్తేనే కరెంట్ కలెక్షన్ ఇస్తామని విద్యుత్ అధికారులు స్పష్టం చేసారు.

## గడ్డపోతారంలో ఉద్రిక్తత

**సంగారెడ్డి, ప్రభాతసూర్యుడు :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామం సర్వేనెంబర్ 27లో ఉద్రిక్తత నెలకొంది. తొమ్మిది ఎకరాల అసెంన్డ్ భూమిని నాలుగు పరిశ్రమలకు టీఎస్ఐఐసీ కేటాయించింది. పరిశ్రమలకు కేటాయించిన భూమిని బుధవారం చదును చేస్తుండడంతో గ్రామస్తులు రైతులు ఆందోళనకు దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా నుండి కబ్జాలో ఉంటూ పంట పండించుకుంటున్న రైతులు మా భూములు మాకే కావాలంటూ నినాదాలు చేస్తూ పెద్దఎత్తున ఆందోళన చేస్తుండంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వందల సంఖ్యలో పోలీసులు చేరుకొని రైతులు, ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు పోలీసుల పరాహాలో భూమిని చదును చేసారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215